

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 28 జనవరి 2026 పేజీలు 8


# మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా..!






## 28 నుండి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం
## ఫిబ్రవరి 11న పోలింగ్.. 13న కౌంటింగ్

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మంగళవారం మోగింది. ఈనెల 28 నుండి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. నామినేషన్లు దాఖలు చేసేందుకు చివరి తేదీ జనవరి 30న, 31 పరిశీలన, ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణకు గడువు, 11న పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్రమున్సిపల్ కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. ఇప్పటికే ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియ పూర్తి కావడంతో అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 18 మున్సిపాలిటీలకు గాను 17 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. నకిరేకల్ మున్సిపల్ ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నందున ఆ ఒక్క మున్సిపాలిటీకి ఎన్నికల నిర్వహించడం లేదు. మొట్టమొదటిసారిగా నగరపాలక సంస్థగా ఏర్పడిన నల్లగొండ మేయర్ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి.అదేవిధంగాఎన్నికల నిబంధనలు మార్గదర్శకాలు కూడా విడుదల చేసింది. కార్పొరేషన్ అభ్యర్థులకు రూ. 10 లక్షలు, గ్రేడ్-1 మున్సిపాలిటీ అభ్యర్థులకు ఐదు లక్షల వరకు వయా పరిమితిని విధించారు. అభ్యర్థులు నామినేషన్ వేయడానికి ముందే ఎన్నికల ఖర్చుల కోసం ప్రత్యేక బ్యాంకుఖాతాను తీయవలసిఉంటుంది. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం సుమారు 47 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీచేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. అభ్యర్థులు నామినేషన్ పత్రాలను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు నిర్ణీత గడువులోగా సాబ్ మార్పించాల్సి ఉంటుంది. నల్గొండ నగరపాలక సంస్థలు 48 డివిజన్ కార్పొరేటర్లు కూడా రేపటి నుండి నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో 48 వార్డులకు, హాలియా 12, నందికొండ 12, దేవంకొండ 20, చండూరు 10, చిట్యాలలో 12వార్డులకుఎన్నికలు నిర్వహించాల్సింది. అదేవిధంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ 48 వార్డులు, తిరుమలగిరి మున్సిపాలిటీలో 15 వార్డులు, కోదాడ 35 వార్డులు, హుజూర్ నగర్ 28, నేరేడుచర్ల 15, భువనగిరి మున్సిపాలిటీలో 35 వార్డులు, ఆలేరు 12, మోత్కూర్ 12, యాదగిరిగుట్ట 12, భూదాన్ పోచంపల్లి 13, చౌటుప్పల్ మున్సిపాలిటీలో 20 వార్డులకు బుధవారం నుండి అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు కమిషన్ షెడ్యూల్ లో ప్రకటించింది. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు రాజకీయ వేడి పెంచుతున్నాయి.ఈ ఎన్నికలను ప్రధాన పార్టీలు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష టిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోనున్నాయి.ఉమ్మడి నల్గొండజిల్లాలో ఈసారి అన్నిమున్సిపాలిటీలను నల్గొండ నగరపాలక సంస్థ అధ్యక్ష పీఠాన్ని దక్కించుకునేందుకు పార్టీలు వ్యూహాత్మకం గా పావులు కదుపుతున్నాయి. రేపటినుండి నామినేషన్లు వేసేందుకు అన్ని పార్టీల కౌన్సిలర్ల అభ్యర్థులు, కార్పొరేట్ అభ్యర్థులు సిద్ధమవుతున్నారు.

# బొట్టుగూడ పాఠశాల నిర్మాణం నా చిరకాల కోరిక

**పేదవాడు చదువుకోవాలి.. చదువుతోనే అభివృద్ధి సాధ్యం**

**రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**




**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8 కోట్ల రూపాయల వ్యయంతో నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్మించిన బొట్టుగూడ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎలాంటి వసతులు లేకుండా నిర్వహిస్తున్న బొట్టుగూడ పాఠశాలకు శాశ్వత భవన నిర్మాణం చేపట్టి, అధునాతన హంగులు కల్పించాలన్నది తన చిరకాల కోరిక అని పేర్కొన్నారు. 2500 గజాల స్థలంలో అన్ని అత్యాదునిక వసతులతో బొట్టుగూడ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను నిర్మించడం జరిగిందని, పేదవాడు చదువుకోవాలని ,చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమని మంత్రి అన్నారు. బొట్టుగూడ ప్రభుత్వ ప్రాథమిక ,ఉన్నత పాఠశాల రొటీన్ పాఠశాల కాదని, సంప్రదాయ విద్య కాకుండా అన్ని రకాల నైపుణ్యాలను అభివృద్ధి చేసే విధంగా ఒక పోటీ ప్రపంచాన్నిఎదుర్కొనేలా వాల్డాఫ్ విద్యా విధానాన్ని ఈపాఠశాలలో అమలు చేయడం జరుగుతుందన్నారు. పాత సిలబస్ తో పాటు, సీబీఎస్ఈ ని కూడా అమలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పాఠశాల ద్వారా అనుభవాత్మక విద్యను నేర్పించడం జరుగుతుందని తెలిపారు. "ఈ రోజుల్లో మనం చూస్తున్న సంప్రదాయ విద్య, ఎక్కువ మార్కులు, ర్యాంకుల చుట్టూనే తిరుగుతోందన్నారు.చదువు ఒక (మిగతావార్త 2వ పేజీలో)

# డయేరియా కేసులు పూర్తిగా నివారించే వరకు ఆరోగ్య శిబిరం నిర్వహించాలి



**సూర్యాపేట, మేజర్ న్యూస్:** మోతే మండలం సిరికొండ గ్రామంలో డయేరియా కేసులు పూర్తిగా నివారించే వరకు ఆరోగ్య శిబిరం నిర్వహించాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.జడ్పీ సిఈ ఓ శిరీష, జిల్లా వైద్య ఆరోగ్య అధి కారి వెంకటరమణ, తహసీల్దార్ వెంకన్న, ఎంపిడిఓ ఆంజనేయులు, మెడికల్ అధికారి భవాని, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు,పంచాయతీ కార్యదర్శి భూలక్ష్మి లతో కలెక్టర్ ఛాంబర్ నుండి మంగళవారం టెలికాన్ఫిరెన్స్ నిర్వహించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ రాజ్ అధికారులు క్షేత్ర స్థాయి లో పరి శీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# మున్సిపాలిటీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, రాష్ట్ర డి.జి.పి శివధర్ రెడ్డి ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, మున్సిపల్ కమీషనర్లతో మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికల నిర్వహణలకు సన్నద్ధంగా ఉండాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన క్షణం నుంచే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వస్తుందని తెలిపారు.అలాగే ఎన్నికల నియమ నిబంధలకు అనుగుణంగా వ్యవహరించి, ప్రశాం త వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని, పోలింగ్ బూతులలో అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీలలో ఎలాంటి పొర?పాట్లు జరుగకుండా చూడాలని అన్నారు, అలాగే ఎన్నికల ప్రక్రియలో వెబ్‌కాస్టింగ్‌కు ఏర్పాటకు అవసరమైన కార్యచరణ ప్రణాళికలను సిద్దంగా చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల విజయవంతంగా నిర్వహించారని,అలాగే మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయలన్నారు. విదుల్లో ఎలాంటి అలసత్వా నికి తావు లేకుండా ఎన్నిక?ల సంఘం ఆదేశాల మేరకు జాగ్రత్తగా విధులు నిర్వ?హించాలని స్పష్టం చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా పోలీసు శాఖ పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు, ఎన్నికల విధుల్లో త?గినంత సిబ్బందిని నియ?మిస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఎస్పీ అక్షాంశు యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ డి సి పి లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

# రూ.30 లక్షల వ్యయంతో హెల్త్ ఏటీఎం - ప్రైమ్ టేర్ మిషన్, ఈసీజీ మిషన్ ప్రారంభం

## రాష్ట్ర రోడ్లు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను సులభంగా అందించాలని లక్ష్యంతో రూ.30 లక్షల వ్యయంతో హెల్త్ ఎటిఎం – – ప్రైమ్ టేర్ మిషన్, ఈసీజీ మిషన్ ను రాష్ట్ర రోడ్లు ,భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు.మంగళవారం జిల్లా ప్రభుత్వ కేంద్ర ఆస్పత్రిలో క్రిటికల్ కేర్ విభాగంలో అత్యాధునిత మిషన్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచే ఆధునిక నిర్ధారణ సౌకర్యాలు అందుబాటులోకి రావడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు ఖరీదైన ఆసుపత్రులకు వెళ్లకుండానే ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేయించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు.ఈ హెల్త్ ఎటిఎంలో ఈసీజీ, బీపీ, బ్లడ్ షుగర్, పల్స్, బాడీ టెంపరేచర్, ఆక్సిజన్ సాచ్యురేషన్ వంటి పరీక్షలు తక్కువ సమయంలో నిర్వహించవచ్చని తెలిపారు. పరీక్షల ఫలితాలు డిజిటల్ రూపంలో వెంటనే లభించడంవల్ల వైద్యులు సరైన చికిత్స సూచించేందుకు సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు.గ్లాకోమియా కంటి పరీక్ష ఈ కంటి పరీక్షలు చేస్తారు కంటి విభాగంలో వచ్చే సమస్యలను రెట్టిన దెబ్బతిందా లేదా తెలుసుకోవడానికి ఉపయోగిస్తారుప్రైమ్ టేర్ మిషన్?లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సదుపాయాలు ప్రివెంటివ్ హెల్త్ కేర్ ను బలోపేతం చేస్తాయని, హృదయ సంబంధిత వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడంలో ఈసీజీ మిషన్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి వివరించారు.భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇటువంటి హెల్త్ ఎటిఎంలను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ రెవి న్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ స్థానిక సంస్థల ఇంచార్జ్ కలెక్టర్ వై అశోక్ రెడ్డి హాస్పిటల్ సూపరింటెండెంట్ నేత నరసింహారావు,ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, స్థానిక అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# బొట్టుగూడ పాఠశాల నిర్మాణం నా చిరకాల కోరిక

(మొదటి పేజీ తరువాయి)

ఆనందకరమైన ప్రయాణంగా కాకుండా ఒక పోటీగా మారుతోంది.ఈ పరిస్థితిని మార్చాలనే ఆలోచనతోనే మేము వాల్డార్ఫ్ విద్యా విధానం నుంచి ప్రేరణ పొందాం. వాల్డార్ఫ్ విద్య ప్రకారం పిల్లలు మూడు విధాలుగా ఎదగాలి -- ఆలోచన, భావన, కార్యాచరణ. అందుకే మా పాఠశాలలో అనుభవాత్మక విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నామని గార్డెన్ పనుల ద్వారా సహనం నేర్చుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. పూర్తిగా డిజిటల్ క్లాస్?రూమ్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఆధునిక కంప్యూటర్ ల్యాబ్, స్టెమ్ విద్య పరిచయం, మంచి గ్రంథాలయం, స్పోర్ట్స్ రూమ్స్, లిఫ్ట్ సదుపాయం, స్మార్ట్ లెర్నింగ్ టూల్స్--- ఇవన్నీ పిల్లలకు బలమైన సాంకేతిక అవగాహన ఇవ్వడానికే.ఈ పాఠశాల సంప్రదాయ విద్యకు, వాల్డార్ఫ్ ప్రేరణతో కూడిన విద్యకు మధ్య ఉన్న సమతుల్యమైన సమ్మేళనమని చెప్పారు.పాఠ్యాంశాలు మారవు. కానీ వాటిని నేర్చుకునే విధానం మాత్రం మారుతుంది. అదే విషయాల్లో సృజనాత్మకతను, కార్యాచరణను, జీవన నైపుణ్యాలను జోడిస్తున్నాం.అందుకే మా పిల్లలు బలమైన మౌలిక అవగాహనతో ఎదుగుతున్నారు. వారు పరీక్షలకు సిద్ధంగా ఉంటారు, వృత్తులకు సిద్ధంగా ఉంటారు, అంతకంటే ముఖ్యంగా పోటీజీవితానికి సిద్ధంగా ఉంటారు. నల్గొండ జిల్లాలో నిరుద్యోగ యువత నైపుణ్యాల పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగానే నైపుణ్యాల అభివృద్ధి సంస్థను నిర్మించడం జరిగిందని తెలిపారు. ఉస్మానియా ,కాకతీయ తర్వాత మహాత్మా గాంధీ యూనివర్సిటీనే అతిపెద్ద యూనివర్సిటీగా ఉందని, ఇటీవలే మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎల్ ఎల్ బి ,బీ ఫార్మసీ, కోర్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎస్ఎల్ బిసీ వద్ద నిర్మిస్తున్నామని , రాష్ట్రవ్యాప్తంగా 20 వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. పిల్లలపై ఒత్తిడి లేకుండా విద్య నేర్పించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.నల్గొండ అభివృద్ధిలో భాగంగా 800 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు తీసుకొని రావడం జరిగిందని, రానున్న రెండేళ్లలో నల్గొండ రూపురేఖలను మార్చడం జరుగుతుందని అన్నారు. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల ద్వారా మంచి విద్యను అందించడం పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని ,పాఠశాల ద్వారా ఆణిముత్యాల లాంటి విద్యార్థులను తయారు చేయాలని, ఐఏఎస్, ఐపీఎస్, సైంటిస్టులను తీర్చిదిద్దాలని, అలాగే పేదవారి చదువు కోసం సహకారం అందించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బొట్టు గూడ పాఠశాల ప్రవేశాల ఆధారంగా అవసరమైతే అదనపు గదులను నిర్మిస్తామని ఆయన వెల్లడించారు .జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ బొట్టు గూడ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను 8 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని నిర్మించడం అభినందనీయమని అన్నారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ దేశంలోనే బొట్టుగూడ లాంటి పాఠశాల ఉండదన్నారు.

రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి ,జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్ష్యులు హాఫీజ్ ఖాన్,ప్రతీక ఫౌండేషన్ సీఈఓ గోనా రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి లు మాట్లాడారు.బొట్టుగూడ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన లైబ్రరీ, పాఠశాల ఇండోర్ గేమ్స్, కంప్యూటర్ ల్యాబ్ లు, అన్నింటిని ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి కలియతిరిగారు .ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు అధికారులు, పాఠశాల హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు

# మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా ..అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

## నేటి నుంచి 30వరకు నామినేషన్ల స్వీకరణ
## ఫిబ్రవరి 11న పోలింగ్, 13న ఫలితాలు
## ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
## గెలుపు గుర్రాల కోసం ప్రధాన పార్టీల వేట

**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ః** ఎప్పుడు ఎప్పుడాని ఎదురుచూస్తున్న మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నగారా మోగించింది. మంగళవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ కౌముదిని ఎన్నికల షెడ్యూ ల్ ని విడుదల చేసింది. దీంతో జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో ఒక్కసారిగా సూర్యాపేట జిల్లాలో రాజకీయం మరింత వేడెక్కిపోయింది. ఇప్పటికే రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే లు ఉత్తమ్ పద్మావతి, మందుల సామెలు, రాష్ట్ర టూరిజం చైర్మన్ రమేష్ రెడ్డి, ఏ ఐ సిసి సభ్యులు సర్వోత్తం రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీలతా రెడ్డిలు ఆయా నియోజకవర్గాల్లో మున్సిపల్ ఎన్నికలపై సన్నాహక సమావేశాలు నిర్వహించి తమ తమ పార్టీలకు చెందిన నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పాగా వేయాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో బి ఆర్ ఎస్ జెండా ఎగరాలని సూచనలు చేశారు. ఆ వైపు గా అధికార కాంగ్రెస్, రాష్ట్ర మంత్రి ఉత్తమ్, ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లు పోటాపోటీగా వేర్వేరు గా సమావేశాలు నిర్వహించి మున్సిపల్ పీఠాలు దక్కించునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

**నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ..**

సూర్యాపేట జిల్లాలోని నేరేడుచర్ల, హుజూర్నగర్, సూర్యాపేట ,కోదాడ , తిరుమలగిరి మున్సిపాలిటీలో 141 వార్డులు ఉన్నాయి. ఈ వార్డులన్నింటికీ ఈనెల 28వ తేదీ నుంచి నామినేషన్లను ఆయా మున్సిపల్ కార్యాలయాల్లో పోటీలో నిలిచే అభ్యర్థుల నుంచి స్వీకరించనున్నారు.ఈనెల30తో నామినేషన్ల ప్రక్రియ ముగియ నుంది.ఈనెల 31న నామినేషన్ లను పరిశీలించనున్నారు. ఫిబ్రవరి 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అదే రోజు సాయంత్రం పోటీ చేసే అభ్యర్థుల తుదిజాబితాను ప్రచురించినన్నారు.11వతేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. 13వతేదీన ఓట్లలెక్కింపు నిర్వహించిఅదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు

**.గెలుపు గుర్రాల కోసం వేట..**

కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఇప్పటికే వార్డుల్లో ఎవరికి ఎంత బలం ఉందన్న అంశాలపై లెక్కలు వేస్తూ వస్తున్నారు అయితే తాజా మాజీ లక లేక కొత్త ముఖాలక టికెట్లు ఎలా ఇవ్వాలన్న దానిపై సమాలోచనలు జరుపుతున్నారు . అయితే ప్రధానపార్టీలు అన్నీ కూడా ముఖ్యంగా గెలుపు గుర్రాలు ఎవరైతే ఉంటే వారికే టికెట్లు ఇవ్వాలని నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తుంది. వారు కాంగ్రెస్ ,బిఆర్ఎస్, బిజెపి అనేది లేకుండాతమ పార్టీల్లోకి తీసుకోవాలని మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే ప్రధాన పార్టీలకు చెందిన పలువుర ౹ఆశావా హులు వార్డుల్లో జోరుగా తమకే టికెట్లు ఇచ్చిన చందంగా ప్రచారాలు ముమ్మరం చేశారు.

# మున్సిపాలిటీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు, మున్సిపల్ కమీషనర్ల తో మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమా వళిని కి అనుగుణంగా ఎన్నికలను నిర్వహించాలన్నారు ఈ సమావేశంలో ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కార్గో పార్సిల్ సేవలు ప్రారంభం




తిరుమలగిరి మేజర్ న్యూస్ :- తిరుమలగిరి బస్టాండ్ లో మంగళవారం కార్గో పార్సిల్ సేవలను సూర్యాపేట డి ఏం ఈ ఎండి జానీ పాషా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారస్థులు, విద్యార్థులు, చిరు వ్యాపారాలు, ప్రజలు కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో గణేష్, నాగరాజు,శ్రీనివాస్, సైదులు,వెంకటేష్, పవన్, యాకన్న,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**చింతలపాలెం, మేజర్ న్యూస్:** చింతలపాలెం మండల కేంద్రంలో చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ,ప్రజాస్వామ్యంలో పత్రికలు కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని, ప్రభుత్వానికి--ప్రజలకు మధ్య వారధులుగా నిలుస్తూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నాయని అన్నారు. నిజాయితీగల జర్నలిజంద్వారాసమాజంలోఅవగాహన పెరుగుతుందని, ప్రజలహక్కుల సాధనకు పత్రికలు దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటంచేసే సూర్య దినపత్రిక మరింత అభివృద్ధిచెందాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దొండపాటి వెంకటరెడ్డి, కాకునూరి హనిమిరెడ్డి, వీరంరెడ్డి శ్రీనివాస రెడ్డి, వీరంరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, వీరంరెడ్డి వీరారెడ్డి, మల్రెడ్డి కృష్ణారెడ్డి,గుడిసె వెంకట్ రెడ్డి,గంధం చంద్రయ్య ,కారంగుల హుస్సేన్,కాకునూరి రాంరెడ్డి,వార్డు మెంబర్ చింతలచెరువు కొండ, షేక్ సాయిబెల్లి, గొంగరెడ్డి వెంకట్ రెడ్డి, చింతిరాల రాజు, శ్రీను పాల్గొన్నారు.

# డయేరియా కేసులు పూర్తిగా నివారించే వరకు ఆరోగ్య శిబిరం నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది,పారా మెడికల్ సిబ్బంది 24ఇ7 విధుల్లో ఉండాలని ఆదేశించారు. వ్యాధుల వ్యాప్తిని అడ్డుకునేందుకు స్వచ్ఛమైన త్రాగు నీటి విని యోగం, పారిశుద్ధ్య నిర్వహణ, వ్యక్తిగత పరిశుభ్రత అలాగే ముందస్తు నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.గత గురువారం రోజున సిరికొండ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి విరేచనాలతో బాధపడుటను ఆషా కార్యకర్త గుర్తించి మెరుగైన చికిత్స కొరకు పిహెచ్?సి మోతే కు పంపించి చికిత్స అందించటం జరిగినదని, గత 3 రోజులలో 50 మందికి చికిత్సను అం దిం చటం జరిగినదని, వీరంతా మిరప తోటలో పనికి వెళ్ళి అక్కడ కలుషి తమైన నీటిని త్రాగుట వలన అస్వస్థతకు గురవటం గుర్తించామని, నీటి నమూ నాలను పరీక్షల కొరకు పంపించటం జరిగినదని అధికారులు కలెక్టర్కి వివరిం చారు.అధికారులు, గ్రామస్తులు సమన్వయం చేసుకుంటూ అస్వస్థకు గురైన ప్రజలు త్వరగా కోలుకునేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.

# పాలకులకు పోలీసులు ఊడిగం చేస్తున్నారు.

**-ప్రజా ఉద్యమంతోనే సమస్యకు పరిష్కారం**
**-కర్ల రాజేష్ లేకప్ డెత్ను ఖండిస్తున్నాం**
**-హోం గార్డ్ నుండి జిల్లా ఎస్పీ వరకు లాకప్ డెత్‌లో సంబంధాలు**
**-కోదాడ ఘటన చివరి అంకం కావాలి**
**- ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ**



**తిరుమలగిరి, మేజర్ న్యూస్ :** కోదాడ నియోజకవర్గం లో ఇటీవలే చిలుకలూరు పోలీస్ స్టేషన్‌లో కర్ల రాజేష్ ను విచారణ పేరుతో పిలిచి చిత్ర హింసలకు గురి చేసి చంపిన ఎస్సై, సీఐ, డిఎస్పీలను విధుల నుండి తప్పించి వారి పై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేస్తూ తిరుమలగిరి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం లో ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ కర్ల రాజేష్ అనే యువకుడిపై తప్పుడు కేసు బనాయించి చిత్రహింసలకు గురిచేసి లాక్ అప్ డెత్ కు కారకులైనా ఎస్సై సురేష్ రెడ్డిని, డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డిని సస్పెండ్ చేయ కుండా బదిలీలు చేసి, బీసీ సామాజిక వర్గాలైన పోలీసులను సస్పెక్ట్ చేశారని ఇది కచ్చితంగా కులతత్వమేనని ఆరోపించారు. శాంతి భద్రతలకు ప్రజలను కాపాడవలసిన పోలీసులు ఏ అధికార పార్టీ వచ్చిన ఆ నాయకులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. కొందరు పోలీసులు తాము ఏం చేసినా చెల్లుతుం దని, అహంకార పూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కర్ల రాజేష్ లాకప్ డెత్ పట్ల అన్ని ప్రధాన పార్టీలు లోని నాయకులు స్పందించకపోవడం బాధాకర మన్నారు. ఎక్కడ అన్యాయం జరిగిన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ముందుంటానని చెప్పారు. భవిష్యత్తులో లాక్ అప్ డెత్ లు జరగకుండా ఉండడానికి కోదాడలో కర్ల రాజేష్ పై చిత్రహింసలు చేసి లాకప్ డెత్ కు కారకులైన పోలీసులకు రాజ్యాంగం బద్దంగా కోర్టు ద్వారా శిక్ష పడితే పేద ప్రజల కు న్యాయం జరుగు తుందన్నారు. రాజేష్ కేసులో ఉన్న పోలీసుల కు చెప్పడానికి అన్ని ఆధారాలు స్వీకరించాలని చెప్పారు. కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని చెప్పారు. ఫిబ్రవరి 5న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహి స్తామని చెప్పారు. ప్రజా ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతా యని అన్నారు.హోమ్ గార్డ్ నుండి జిల్లా ఎస్పీ వరకు ఈ కేసులో ముద్దాయిలే అని వారందరి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దేశంలో మరో సారి ఇలాంటి కోదాడ లాంటి చర్యలు పునరావృతం కాకుండా దోషులను శిక్షించా లని అందుకు రాజకీయ పార్టీ లు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు ఉద్యమం కేంద్రంగా కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు కందుకూరి సోమన్న, బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న, బీజేపీ రాష్ట్ర నాయకులు దీన్ దయాల్,బి ఆర్ ఎస్ నాయకులు కొమ్మినేని సతీష్ ,కొత్తగట్టు మల్లయ్య, రాంప్రభూ, నాగయ్య,లింగయ్య, శోభారాణి, కందుకూరి లక్ష్మయ్య,వివిధ పార్టీలనాయకులు, కుల సంఘాల నాయకులు,ఎమ్మార్పిఎస్ నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి

**షాపులో దొరకని యూరియా యాపులో దొరుకుతుందా?**
**ప్రభుత్వం సన్న రకాలకు బోనస్ ఇవ్వాలి**
**రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి**



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాసంగి సీజన్ ప్రారంభమైనా రైతు భరోసా అందకపోవడంతో రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రైతు భరోసా అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అన్నారు. సిరిపురం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడుతూ యాసంగి సీజన్ ప్రారంభమయ్యి వరినాట్లు ముగిసి 10రోజులు గడిచింది, కూలీల ఖర్చు,ట్రాక్టర్ దున్నకం,ఎరువులు మొదలగు ఖర్చుల పెట్టుబడికి చేతిలో డబ్బులు లేక ప్రయివేటు వ్యక్తుల వద్ద వడ్డీకి అప్పులు తెచ్చి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.సంక్రాంతికి వేస్తా మన్న ప్రభుత్వం పండగ పోయి కూడా పది రోజులు గడిచిందన్నారు. వెంటనే రైతు భరోసా విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం సన్నరకాలకు బోనస్ ప్రకటిం చి అమలు చేయడంలేదన్నారు. దాన్యం కొనుగోలు చేసి 50 రోజులు గడుస్తు న్నా ఇప్పటికి రైతులకు బోనస్ అందడం లేదన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముం దు ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని రాష్ట్రప్రభుత్వ తీరు మాటలకు చేతలకు పొంతన లేకుండా పోయిందిన్నారు.రైతులకు అందించే యూరియా యాప్ లో తీసుకోవాలనే నూతన నిబంధన పెట్టడంతో రైతులకు సాంకేతికతపై అవగా హన లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడతారని, ఇతర మండలాలకు వెళ్లి తెచ్చుకోవాలంటే ఆర్థికభారంమోయాల్సివస్తుందని అన్నారు.ఇప్పటికే యూరియా బయటే దొరకక రైతులు అవస్థలు పడుతుంటే కొత్త నిబంధన సరికాదని అన్నారు. షాపులో దొరకని యూరియా యాపులో ఎలా దొరుకుతుందని ప్రశ్నిం చారు.రైతుల పంట సమస్యలపై, చీడ,పీడలు, సస్యరక్షణ, ఎరువు మందుల వినియోగంపై వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి రైతులకు అందుబాటులో ఉండి అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బల్గురి అంజయ్య,శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, రైతు సంఘం మాజీ మండల అధ్యక్షుడు అంబటి సురేందర్ రెడ్డి, కూనూరు వెంకటే శం, దాడి మల్లారెడ్డి, దాడి శుభాష్ రెడ్డి,బల్గురి ఉపేందర్, కూనూరు మల్లేశం, కందుల మధుసూదన్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి యువత చేయూత



**నాగారం, మేజర్ న్యూస్:** నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం యువత పాఠశాల అభివృద్ధికి ముందడుగు వేశారు.మాట్లాడే పెదవుల కన్న పని చేసే చేతులు మిన్న అనే నీతి సూక్తి నీ అనుసరిస్తూ నలుగురు యువకులు ఎం పి పి ఎస్ పేరబోయిన గూడెం పాఠశాలకు ఎనిమిది బెంచీలు రెండు కుర్చీలు ఒక బీరువా తో కలిపి దాదాపు 50 వేల విలువ చేసే పర్నిచర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాసనీ శ్రీహరి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవ దృక్పథాన్ని కలిగి ఉండాలని అన్నారు. పర్నిచర్ అందజేసిన వారిలో గండమల్ల మధు పేరబోయిన వీరేష్ వల్లాల విజయ్ కుమార్ మేకల వెంకన్న లు ఉన్నారు. పాఠశాల అభివృద్ధికి ముందడుగు వేసిన యువకులను సర్పంచ్ గ్రామస్థులు అభినందించారు.

## పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:** మన ఊరు పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పెన్ పహాడ్ సర్పంచ్ ఒగ్గు రవి అన్నారు.గ్రామశీలో పరిశుభ్రత ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఉద్దేశంతో మన ఊరు మన పరిశుభ్రత కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామపంచాయతీ సిబ్బంది పలుచోట్ల చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పెన్ పహాడ్ గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని గ్రామ ప్రజలు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు గ్రామపంచాయతీ కారోబార్ శ్రావణ్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదరణకు నోచుకోని కనగల్ అంగన్వాడీ కేంద్రం



**కనగల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కనగల్ లో అంగన్వాడీ కేంద్రం నిరుపయోగంగా మారింది. గత పదేళ్లక్రితం సుమారు 20 లక్షల నిధులతో నిర్మించిన అంగన్వాడీ కేంద్ర భవనం ఆదరణ నోచుకోక శిథిలావస్థకు చేరుకుంది. స్థానిక కమ్యూనిటీ హాల్లో అంగన్వాడి కేంద్రాన్ని నడుపుతున్న సిబ్బంది సొంత భవనంలోకి మారటానికి ఇష్టపడటం లేదు. దీంతో ఏళ్ల తర బడి సదరు అంగన్వాడి కేంద్రభవనం ఖాళీగా దర్శనమిస్తుంది. ఈ భవనానికి సంబంధించిన తలుపులు కిటికీలను పగలగొట్టి దుండగులు ఎత్తుకెళ్లారు. రాత్రిపూట సాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారింది. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని లక్షల వ్యయంతో నిర్మించిన భవనాన్ని ఉపయో గం లోకి తేవాలని గ్రామస్తులు కోరుతున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం శూన్యం.

## ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ

**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశి పురం స్టేజి వద్దగల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయా నికి భక్తుల రద్దీ కొనసా గింది. అమ్మవారికి ఇష్ట మైన రోజు మంగళవా రం కావడంతో భక్తుల రద్దీ బారులు తీరింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి దర్శనం చేసుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చీర సారా, ఒడిబియ్యం బోనం నునైవేద్యాలను సమర్పించారు. మరి కొంత మంది భక్తులు ఆలయం ముందు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించు కున్నారు. భక్తులు బోనాలతో వచ్చి డబ్బు చప్పులను ఆలయ ప్రదక్షిణ లు చేపట్టి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం సమర్పించారు. కోరిన కోరికలు నెరవేరాలని ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు ఉదయము అర్చక స్వాములు ప్రత్యేక పూజలు జరిపారు.

## నేటి నుండి సమ్మక్క,సారక్క జాతర



**చిలుకూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని మాధవ గూడెం గ్రామంలో ముక్యాల కాలువ పక్కన గల సమ్మక్క, సారక్క జాతర నేటి నుండి 31వ తేదీ వరకు జరుగుతుందని నిర్వాహకులు బుడిగం వీరభద్రయ్య, మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ మేరకు నిర్వాహకులు సర్వసిద్ధం చేశామని జాతం కు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. జాతరలో నేడు సమ్మక్క- సారక్క గద్దెల వద్ద అమ్మవార్లను మామిడి తోరణాలతో అలం కరి స్తామని, రేపు మాధవ గూడెం గ్రామం నుండి పెద్ద కాపుల ఇళ్ల నుంచి అమ్మవారికిరిటాలు, పసుపు, కుంకుమలను ఊరేగింపుగా గద్దెల వద్దకు తీసుకె ళ్తామన్నారు. అనంతరం అమ్మవార్లకు కిరీటాలు అలంకరిస్తామని దీంతో అమ్మ వార్లు గద్దలె క్కుతారాని తెలిపారు. 30,31 వ తేదీలలో జాతర జరుగుతుందని ఈ సందర్భంగా గ్రామస్తులు మొక్కులు చెల్లించుకుంటారని, జాతరకు నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తారని మేడారంలో జరిగే సమ్మక్క, సారక్క జాతర మాదిరిగానే మాధవ గూడెం గ్రామంలో జాతర జరగటం అనవాదిగా వస్తుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచ్ దాశరాజు వీరబాబు, సోమ గాని వెంకన్న, ఆదిరెడ్డి, ( దేవుడమ్మ ) బుడిగం రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడలో గ్రామసభ...!



**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** మర్రిగూడ మేనేజర్ గ్రామపం చాయతీలో సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ధర్తి మాతాబచావో అభియాన్ గురిం చి మాట్లాడారు. ఈ సమావేశంలో, రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ శాఖ ప్రారంభించిన "ధర్తి మాతా బచావో అభియాన్" గురించి వివరించారు. గ్రామ ప్రజలు ఎరువుల వినియోగం, నేల ఆరోగ్యం మరియు వ్యవసాయ ఉత్పాదకత గురించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేశ్వరం రమేష్ , పంచాయతీ కార్యదర్శి యూసుఫ్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా సాక్షిగా మహిళా పంచాయితీ కార్యదర్శికి ఘోర అవమానం

## కార్యదర్శి కి బదులు జెండా ఎగరవేసిన సర్పంచ్ సైదిరెడ్డి కన్నీరుమున్నీరైన కార్యదర్శి సునీత





**మిర్యాలగూడ(మాడ్గులపల్లి), మేజర్ న్యూస్:** జాతీయ జెండా సాక్షిగా మహిళ గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఘోర అవమానం ఎదురయింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాల్సి ఉంది.అందుకు విరుద్ధంగా ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తూ అధికార పార్టీ అండ ఉందనే అహంకారంతో దళిత మహిళ ఏమి చేస్తుంది లే అనే చిన్న చూపుతో జాతీయ జెండా ఎగరవేయ కుండా నిలవరించిన సర్పంచ్ తానే గణతంత్ర దినోత్సవంసందర్భంగా జాతీయజెండాను ఎగురవేసి మహిళా పంచాయతీ కార్యదర్శికి ఘోర అవమానం చేశారు. మిర్యాల గూడ రెవిన్యూ డివిజన్, నాగార్జున సాగర్ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలం పూసలపాడు గ్రామపం చాయతీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో రాజ్యాంగం ప్రకారం గ్రామ పంచాయతీ కార్యదర్శి జెండా ఆవిష్కరించేందుకు సిద్ధం చేయగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా మా గ్రామంలో జెండాను ఆవిష్కరించడానికి నువ్వెవరు? నీకే అధికారం ఉంది అనే సూటి పోటీ మాటలతో దళిత కుటుంబానికి చెందిన గ్రామపంచాయతీ మహిళా కార్యదర్శి సునీతను అవమానించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని యావత్ దేశ ప్రజలందరూ ఆనందోత్సవాలతోవేడుకలలోమునిగి ఉండగా గ్రామ పంచాయతీసర్పంచ్ పాల్వాయి సైదిరెడ్డి , అధికార పార్టీ నాయకుల ప్రవర్తనతో అవమానానికి గురైన కార్యదర్శిసునీత జరిగిన విషయంపై వివరణ అడిగినందుకు వచ్చిన ప్రజాస్వామ్య పరిరక్షణకు ఫోర్త్ పిల్లర్ భావించే పత్రిక విలేకరుల ముందు కన్నీరు మున్నీరయింది. దళిత జాతిలో పుట్టడమే తాను చేసిన పాపమా అది నాకు శాపమా అని ప్రశ్నించింది? తనకు జరిగిన అవమానాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడంతో అండగా ఉండి అక్కున చేర్చుకోవాల్సిన ఉన్నతాధికారి జరిగిందేదో జరిగి పోయింది ఇంతటితో మర్చిపో అని చెప్పడం మరింత బాధ వేసిందని మహిళా కార్యదర్శి వాపోయింది. భారత రాజ్యాంగాన్ని గౌరవించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి ప్రజలకు సుపరి పాలన అందించాల్సిన గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్ అగ్రవర్ణాలకు చెందిన వాడిననే అహంకారంతో దళిత మహిళ ఉద్యోగిని అవమానించి అవహేళన చేయడం పట్ల పలువురు ప్రజాస్వామ్య వాదులు మండిపడుతున్నారు.

# సిపిఆర్ పై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అవగాహన



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్‌శీతాకాల ప్రత్యేకశిబిరాన్ని మాధవరాయనిగూడెం,మఠంపల్లి మండ లలో మంగళవారం నిర్వహించారు. మాధవరాయని గూడెంలో ని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఒక వ్యక్తి స్పృహ కోల్పో యినప్పుడు సిపిఆర్ చేసే విధానంపై 108 సిబ్బంది అవగాహన కల్పించారు. ఒక వ్యక్తి పడిపోయిన వెంటనే ఆలస్యం చేయకుండా సిపిఆర్ చేయడం వలన వ్యక్తిని కాపాడవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బాలరాజు, నాగార్జున, 108 సిబ్బంది రవికుమార్ నరహరి మహేష్ రెడ్డి,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సునంద, ప్రియాంక, డాక్టర్ నగేష్,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పాత గుట్టలో అధ్యయనోత్సవాలు పరి సమాప్తి



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం అనుబంధ ఆలయమైన పాతగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో అధ్యయ నోత్సవాలు ముగిశాయి. ఈ నెల 24వ తేదీన ప్రారంభమైన అధ్యయనోత్సవాలు మంగళవారం తో ముగిశాయి. వేద మంత్రాలు,మంగళ వాయిద్యాలు, పారాయణల నడుమ పురప్పాట్టు సేవ,శ్రీరామానుజాచార్య తిరుమంజ నము,నూత్తందాది శాత్తుమొర్రై పూజలతో అధ్యయనోత్సవాలకు అర్చకులు పరిసమాప్తి పలికారు. అధ్యయనోత్సవాల్లో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు. ఈ వేడుకలను ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, అర్చకులు, వేద పండితులు, పారాయణీకులు అత్యంత వైభవంగా నిర్వహించినారు.

# బీసీ గురుకుల విద్యార్థులకు ప్రథమ బహుమతి



**నాగార్జునసాగర్, మేజర్ న్యూస్:** ఎంజెపి బీసీ గురుకుల ఎన్ సి సి విద్యార్థులకు పరేడ్లో ప్రథమ బహుమతి సాధించినట్లు సాగర్ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని గోల్కొండ వద్ద నిర్వహించిన రిపబ్లిక్ పరేడ్లో ఎం జె పి గురుకుల విద్యాలయ సంస్థ ఎన్సిసి విద్యార్థులకు ప్రథమ బహుమతి లభించింది. ఇందులో సాగర్ బీసీ గురుకుల పాఠశాల ఎన్సిసి విద్యార్థులు 10 మంది ఉన్నట్టు ఆయన తెలిపారు. బహుమతి సాధించిన విద్యార్థులను సంస్థ ప్రధాన కార్యదర్శి సైదులు, ఆర్సిఓ నల్లగొండ స్వప్న ఇతర అధికారులు, పాఠశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందించినట్లు ఆయన తెలిపారు.

# ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా సదస్సును జయప్రదం చేయాలి



**ఆలేరు,మేజర్ న్యూస్:**ఆలేరు మండల రహ దారి బంగ్లాలో ఎం.ఆర్.పీ.ఎస్ మండల సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ సమా వేశం మండల అధ్యక్షులు భైరపాక సురేష్ మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం.ఆర్.పీ.ఎస్ రాష్ట్ర కార్యదర్శి భైరపాక నాగరాజ్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా సామాజికం గా,ఆర్థికంగా అణచివేతకు గురవుతున్న మాదిగల అభివృద్ధి కోసం ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఎస్సీ కార్పొరేషన్‌కు రూ.10,000 కోట్ల నిధులు విడుదల చేయాలి,దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేయాలి,అలాగే డా.బీఆర్ అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే ప్రారంభించాలి అని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే, ఫిబ్రవరి 3న యాదగిరిగుట్టలో నిర్వహించనున్న ఎం.ఆర్.పీ.ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా సదస్సును మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగి స్వామి,జిల్లా నాయకులు కందుల స్వామి, కంతి బాలరాజ్,యువసేన జిల్లా నాయకులు ముద్దేపాక కృష్ణ,మండల ఉపాధ్యక్షులు రాంచర్ల సిద్దులు,మండల ప్రధాన కార్యదర్శి దత్తర్వు నరేష్,ఎం.ఆర్.పీ.ఎస్ సీనియర్ నాయకులు భాకి శ్రీను,ముద్దేపాక శ్రీను,సంగి మైసయ్య, ఎ ం.ఆర్.పీ.ఎస్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు చేయూత..



**నూతనకల్,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలోని కట్ట భద్రమ్మ రాజిరెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన పాల్వాయి అబ్బమ్మ,మల్లయ్య ల కుమారులు పాల్వాయి వెంకన్న, శ్రీనివాస్,బుచ్చిరాములు లు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధన కోసం ఉపయోగపడే స్టడీ మెటీరియల్స్,పరీక్షల సామాగ్రిని మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులకు అందజేసిన స్టడీ మెటీరియల్ పరీక్షలకు ఎంతగానో ఉపయుక్తమవుతుందని,ఎక్కువ మార్కుల సాధనకు ఉపయోగపడతాయని అన్నారు. సర్పంచ్ జయ కుమార్, దాత పాల్వాయి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, కృషి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు ఆశీస్సు లు అందజేశారు.సీనియర్ ఉపాధ్యాయుడు షాబుద్దీన్ మాట్లాడుతూ పేద పిల్లలకు చేయూతనివ్వడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగయ్య,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సైదులు గౌడ్, చంద్రారెడ్డి,గ్రామ యువజన సంఘాల అధ్యక్షులు పరుశురాం, పవన్ రెడ్డి,గ్రామ పెద్దలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులను ప్రశ్నిస్తున్న సర్పంచ్



**మఠంపల్లి, మేజర్ న్యూస్:** నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఎంపీడీవో మునయ్య సమావేశ మందిరంలో సన్మాన కార్యక్రమం నిర్వహించగా అక్కడికి చేరుకున్న సర్పంచ్లు పలు ప్రశ్నలను ఎంపీడీవోకు అందించారు. యరగడ్డపల్లి సర్పంచ్ వల్లాల సంతోష్ యాదవ్ సభలో లేచి ఇందిరమ్మ ఇండ్లపై ప్రశ్నల వర్షం కురిపించారు. నేటికీ వాటిపై సమాధానం లేకపోవడంతో ఏ ప్రాతిపదికన లబ్ధిదారుల ఎంపిక జరిగినట్లు అధికారులపై ఆయన మండిపడ్డారు. దీనికి స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# దాతల చేయూత అభినందనీయం...



**హాలియా, మేజర్ న్యూస్:** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మండల పరిధిలోని పులిమామిడి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని పులిమామిడి గ్రామ సర్పంచ్ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం అనుముల మండలం పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన గణతంత్రవేడుకల్లో గ్రామానికి చెందిన కందిమల్ల జానారెడ్డి 10000, రూపాయలతో లైబ్రరీ పుస్తకాల కోసం రెండు ర్యాక్ లు , మంచినీటి కోసం స్టీల్ ట్యాంక్, మరియు మాలే జానారెడ్డి 3000 రూపాయలతో ఆట వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా హెచ్ఎం శైలజ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నామని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకొని ప్రోత్సహించాలన్నారు. అనంతరం దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ నాగమ్మ, లక్ష్మయ్య పాఠశాల కమిటీ చైర్మన్ ధనమ్మ, ఉపాధ్యాయులు నరసింహా చారి, రవీంద్రాచారి, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, సంధ్య, ఉమారెడ్డి, వినోద తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### మంత్రి, ఎమ్మెల్యేలపై మాజీ ఎమ్మెల్యే మల్లయ్య వ్యాఖ్యలు సమాజం సిగ్గుపడేలా ఉన్నాయి కాంగ్రెస్ మహిళా నాయకురాళ్ల డిమాండ్




**కోదాడ, మేజర్ న్యూస్:** రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లపై టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ వ్యక్తిగత విమర్శలు చేయడం సమంజసం కాదని, ఇలాంటి వ్యాఖ్యలు మహిళలందరినీ అవమాన పరిచినట్టేనని, కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సామినేని ప్రమీల, మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ బాబు తోపాటు పలు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వారు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజల మద్దతు పొందిన మా నాయకులపై అనుచిత వ్యాఖ్యలు మల్లయ్య యాదవ్ బాధ్యత రాహిత్యాన్ని గుర్తు చేస్తుందని, సమాజం సిగ్గుపడేలా ఉన్నాయని అన్నారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమే కానీ, వ్యక్తిగత దూషణలకు దిగడం అహంకారానికి నిదర్శనమన్నారు. బొల్లంమల్లయ్యయాదవ్ తనస్థాయినిమరిచి మాట్లాడుతున్నారు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థాయి ఎక్కడ బొల్లం స్థాయి ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులపై ఇటువంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం గతంలో ఎన్నడూ చూడలేదు అని ధ్వజమెత్తారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా 600 ఓట్ల మెజార్టీతో గెలిచిన నీతో విసిగిపోయిన ప్రజలు 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పద్మావతి రెడ్డిచేతిలో 60 వేల ఓట్లతో ఓడించిన సంఘటన గుర్తు చేసుకోవాలని, తక్ష ణమే ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ప్రజలు బుద్ధి చెబుతారని తెలిపారు. ఆయన రాజకీయ పతనానికి ఈ వ్యాఖ్యలే పునాది అవుతాయని ఘాటుగా విమర్శించారు. అభివృద్ధిపై మాట్లాడేందుకు తాము ఎక్కడికైనా సిద్ధమని నువ్వు చేసిన అన్యాయాలు,అక్రమాలపై చర్చించేందుకు సిద్ధమని అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు మాతంగి శైలజ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దేవరపల్లి మల్లీశ్వరి రెడ్డి, మాజీ జెడ్పిటిసి బి పద్మ గోపి రెడ్డి, స్వాతి, గుండు అనురాధ,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు కొల్లు లక్ష్మీ ప్రసన్న కోటిరెడ్డి, తిప్పిరిశెట్టి సుశీల రాజు, కర్రీ శివా సుబ్బారావు, నాగిరెడ్డి విజయమ్మ, దేవమణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు తప్ప అభివృద్ధి పనులేవి?

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**చండూర్, మేజర్ న్యూస్:** ఈ ప్రాంత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజా సమస్యల మీద దృష్టి సారించకుండా,బి ఆర్ స్ నాయకులను బెదిరించి కాంగ్రెస్ లోకి లాక్కుంటున్నాడు అని, మద్యం అమ్మకాలపై నిబంధనలు పెట్టటం విడ్డురంగా ఉందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం చండూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రారంభమై నేటికీ అసంపూర్తిగా ఉన్న దోభి ఘాట్, సమీకృత మార్కెట్, మున్సిపల్ భవనం, స్మశాన వాటిక అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మద్యం అమ్మకాల సమయంపై ప్రభుత్వంతో మాట్లాడకుండా తన గుండాలతో వైన్స్ లపై దాడులు చేయించటం ఎందుకని ప్రశ్నించారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓటరుకు కొటరు ఇవ్వకుండా గెలవగలవా అని సవాల్ విసిరారు.నీ అండదండలతో రోడ్డు విస్తరణ పనుల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు వసూళ్లు చేసింది వాస్తవం కాదా దేవుణ్ణి గుళ్లో చర్చకు సిద్ధమా దాంట్లో నీ వాటా ఎంత అంటూ ఆయన నిలదీశారు. రాని మంత్రి పదవి గురించి పదే పదే మాట్లాడటం కంటే యూరియా, పెన్షన్లు, మహిళలకు ఇస్తామన్నా స్కూటీలు పద్మశాలీల రుణ మాఫీ త్రిఫ్ట్ రంగులపై, నూలుపై సబ్సిడీలు బంద్ చెయటంపై ఎందుకు మాట్లాడరు.. మంత్రి పదవి రాదనీ భయమా అన్నారు. మా పార్టీ కార్యకర్తలను, ప్రజాప్రతినిధులను బెదిరించి కాంగ్రెసులో చెర్చుకోవటానికి ఎమ్మెల్యే ప్రయత్నిస్తుండని ఉద్యమ పార్టీలో ఉన్న మేము మీ బెదిరింపులకు భయపడమన్నారు. రాష్ట్రంలో తక్కువ జనాభా ఉన్న చండూరును మున్సిపాలిటీ గా ఏర్పాటు చేసామన్నారు.40 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేసామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు ప్రారంబించిన ప్రస్తుత ఎమ్మెల్యే నేటికీ పూర్తి చేయలేక పోయారన్నారు. మున్సిపల్ ప్రజల తాగునిటీ సమస్యను తీర్చటానికి రూ. 12 కోట్ల అమృత్ నిధులు మంజూరు చేయించనాన్నారు. 30పడకల ఆసుపత్రికి నిధులు మంజూరు చేసిన నేటికీ పనులు ప్రారంభించలేదు. కానీ వంద పడకల ఆసుపత్రి అంటూ ఎమ్మెల్యే ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. తన రాజీనామా ద్వారానే నియోజకవర్గానికి నిధులు వచ్చాయని అంటున్న ఎమ్మెల్యే దమ్ముంటే మళ్ళీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో రెండున్నర సంవత్సరాలుగా అభివృద్ధి శూన్యం అని ఇప్పటికైనా ఎమ్మెల్యే ముఖ్యమంత్రి, మంత్రులను కలిసి అభివృద్ధి నిధులు తీసుకరావాలని హితవు పలికారు. పట్టణంలో అసంపూర్తి పనులు పూర్తి కావాలంటే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలాని ప్రజలను కోరారు. ఈ ఎన్నికల్లో 10కి పది వార్డులు బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, నాయకులు తోకల వెంకన్న, కొత్తపాటి సతీష్, బొడ్డు సతీష్ గౌడ్, బొమ్మరపోయిన వెంకన్న, పెద్దగోని వెంకన్న, నకిరకంటి రామలింగం, తెలుకుంట్ల చంద్రశేఖర్, అనపర్తి శేఖర్, యాత్తపు మధుసూదన్ రావు, సామ యాదవ్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల అభ్యర్థుల ఎంపికలో మంత్రి మౌనం విడాలి



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్** :నేరేడుచర్ల మున్సిపాలిటీలో ఉన్న దాదాపు 14 వేల ఓట్లలో 7000 ఓట్లు బీసీలయే ఉన్నాయన్న విషయాన్ని మంత్రితో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా పరిగణలోకి తీసుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు.మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం శ్రీకాంతాచారి భవన్ లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో నేరేడుచర్లలో మున్సిపాలిటీ లో ఉన్న 7000 ఓట్లకు గాను కేవలం మూడు వార్డులు మాత్రమే బీసీలకు రిజర్వేషన్ దక్కిందని అందులోను 11 మరియు12 వార్డులలో ముస్లిం మైనార్టీలకు ఇచ్చి బీసీలకు కేవలం ఒక్క వార్డు మాత్రమే కేటాయించారని ఇది సరైనది కాదు అని ఆయన ప్రశ్నించారు.ముస్లిం మైనార్టీలకు బీసీ హక్కుల సాధన సమితి వ్యతిరేకం కాదని పట్టణంలోని 8 జనరల్ వార్డులలో ముస్లిం మైనార్టీలకు స్థానాలు కేటాయించాలని ప్రత్యేకంగా బీసీ వార్డులే మైనారిటీ సోదరులకు కేటాయించడం సరి కాదని ఇచ్చిన ఒక్క వార్డు కూడా అవసరం లేదని దానిని కూడా ఎవరైనా ముస్లిం మైనారిటీ దొరికితే 13వ వార్డు కూడా వారికే కేటాయించి కాంగ్రెస్ పార్టీ ఆనందం పొందాలని బీసీలు చైతన్యం అయితే ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో బీసీలు నిర్ణయించుకుంటారని అందుకు ఇల్లిల్లు తిరిగి బీసీలను చైతన్యపరిచే బాధ్యత బీసీ హక్కుల సాధన సమితి సభ్యులు తీసుకుంటారని అందుకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ని ధనుంజయ నాయుడు హెచ్చరించారు..బిఆర్ఎస్ పార్టీ జనరల్ వార్డు6 బీసీ కేటాయించారని అలాగే 12,13 వార్డులు కూడా బీసీలకు కేటాయించారని ఈ విషయాన్ని మంత్రిగా మీరు గమనంలో ఉంచుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంటసమితి యల్లబోయిన సింహాద్రి చిలక రాజు శ్రీను కొమర్రాజు వెంకట్ ఊదర వెంకన్న ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు .మంగళవారము పోచంపల్లి పురపాలక కేంద్రంలోని 11వ వార్డులో యాదవ సంఘం భవన నిర్మాణానికి ,5వ వార్డు బీసీ కాలనీ లో కమ్యూనిటీ హాల్నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి మున్సిపాలిటీకి అనేక నిధులను కేటాయించినట్లు అందులో భాగంగా 12.5 కోట్ల నిధులతో మినీ ట్యాంక్ బండ్ పనులు జరుగుతున్నాయని అన్నారు.అదేవిధంగా 15 కోట్ల నిధులు సిసి రోడ్లకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు కమ్యూనిటీ హాల్స్ కి కేటాయించడం జరిగిందన్నారు. పోచంపల్లి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానన్నారు .మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తడక వెంకటేశం ,మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ ,పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్ ,జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, మర్రి నరసింహారెడ్డి,కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ ,బాత్క శంకర్ యాదవ్, గునిగంటి వెంకటేష్ గౌడ్ ,కుక్క కుమార్, వంగూరి పాండు, యతీనందం ,గణేష్,గోరుగంటి రాజు ,రాము కాలనీవాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలకీడు, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం గుడిగుంట్ల పాలెం గ్రామంలో సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన మునగాలరామానుజన్ రెడ్డి వరలక్ష్మిగ్రామంలో నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ను మంగళవారం నాడు ఆమెచేతుల మీదుగా ఆవిష్కరించారు, సర్పంచ్ మునగాల రామాంజిరెడ్డి వరలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచే స్తుంది పత్రికా రంగమే అని అన్నారు, ప్రజా సమస్యలను వెలికి తీసి అధికారు లకు తీసుకు వెళ్లడంలో సూర్య దినపత్రిక ముందుంది అన్నారు. పాలకీడు మండల సూర్య రిపోర్టర్ ఇరుకు నాగరాజు పాల్గొన్నారు.

## అనాథల మధ్య పుట్టినరోజు వేడుకలు



**కోదాడ, మేజర్ న్యూస్:** అన్నదానం గొప్ప పుణ్యకార్యమని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు అన్నారు. మంగళవారం అశోక్ నగర్లో గల శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమంలోఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బరపటి కోటేశ్వరరావు లండన్లో ఉంటున్న తన మనవడు దేవ్ నినాస్ మొదటి పుట్టినరోజును పురస్కరించుకుని అనాథ పిల్లలకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎర్నేని బాబు మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నా స్వగ్రామంలోని అనాథలనుగుర్తుంచుకుని సేవచేయడం అభినందనీయమన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తీపిరిశెట్టి సుశీల, రాజు,తెప్పని శ్రీనివాస్, పత్తిపాక జనార్ధన్, బుడిగం కిరణ్ కుమార్,గుండేపంగు రమేష్,గంధం పాండు, ప్రకాష్,సురేష్, ఏక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించాలి

## -- జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**దేవరకొండ, మేజర్ న్యూస్:**దేవరకొండ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం మంగళవారం జిల్లా ఇంచార్జీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత , దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్బంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, అతి త్వరలో జరగబోయే దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో 20కి 20 స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలవాలి అనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా కార్యకర్తలు పని చేయాలని సూచించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా పాలన కొనసాగుతుందని, ఆర్థికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. పేదలు, మధ్యతరగతి, రైతులు, మహిళలు, యువత కోసం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ, దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు చూపడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల ఆశీర్వాదంతో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ప్రతి వార్డులో పార్టీ బలాన్ని పెంచి ప్రజల మద్దతు సంపాదించాలని సూచించారు.అనంతరం ఐసీడీఎస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంజూరైన స్కూటీలు, వీల్ చైర్లు, స్మార్ట్ ఫోన్లు దివ్యాంగులకు, వికలాంగులకు, మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆటల పోటీలు



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ పట్టణంలోని కె ఎస్ అపార్ట్?మెంట్?లో కోదాడ వాసవి క్లబ్ మరియు సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు, చిన్న పిల్లలకు ప్రత్యేక ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలోవాసవి క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి పాండు, కార్యదర్శి ఉప్పల అశోక్, కోశాధికారి వెంపటి ప్రసాద్,ఆర్ సి సిల్వర్ స్టార్ వంగవీటి నాగరాజు,ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గరిణె ఉమామహేశ్వరి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయలక్ష్మి పాండు, భార్గవి, కొండూరి మాధవి, ఓరుగంటి రమా దేవి, డోకుభర్తి హైమావతి, పైడిమరి మాధవి, కందిబండ విజయ , ఆధారపు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు పండ్లు పంపిణీ



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి మండల కేంద్రంలోని ఆదరణ అనాథ వృద్ధాశ్రమంలో వాసవి క్లబ్, వనిత క్లబ్, ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు నీళ్ల బాటిల్ లు, బిస్కెట్ ప్యాకెట్లు, పంపిణీ చేశారు. అంతకుముందు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మంచి కంటి సంతోష్ కుమార్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు పాల్వాయి భాస్కరరావు,కార్యదర్శి పసునూరి సంపత్ కుమార్ సుమ, అంజలి దుర్గ, పసునూరి( లింగయ్య) శ్రీనివాసులు, కోశాధికారులు గొర్రె వెంకన్న,పల్లెర్ల నాగలక్ష్మి, పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే కు పోలీసుల నోటీసులు



**కోదాడ, మేజర్ న్యూస్:** పోలీస్ యాక్ట్--30 అమల్లో ఉన్న సమయంలో ఛలో కోదాడ నిరసన ర్యాలీ నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించారనే కారణంతో కోదాడ పట్టణ పోలీసులు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి నోటీసులు అందజేశారు.ఈ నోటీసు లపై మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ స్పందిస్తూ, తాము నిర్వహించిన నిరసన ర్యాలీ పూర్తిగా ప్రశాంతంగా జరిగిందని, ఎక్కడా ప్రజలకు గానీ, రవాణాకు గానీ ఎలాంటి అసౌకర్యం కలగలేదని తెలిపారు. పోలీసులిచ్చిన నోటీసులకు చట్టబద్ధంగా సమాధానం చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.

## ఎల్లమ్మ మృతి బాధాకరం



చింతపల్లి, మేజర్ న్యూస్: ఎల్లమ్మ మృతి బాధాకరమని గోడకొండ వార్డు నెంబర్ అంకం. సమతి అన్నారు. 9వ వార్డులో ఉద్రీసా కూతురు ఎల్లమ్మ మరణించిన సందర్భం గా వారి కుటుంబ సభ్యులకు అంకం. సుమతి కుమారుడు శ్రీను ఎల్లమ్మ కుటుంబానికి రూ.5000 ఆర్థిక సాయం చేశారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలవుతున్న పలివెల



మునుగోడు,మేజర్ న్యూస్:మండలంలోని పలివెలగ్రామం జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలల్లో గత మూడు నెలలుగా తెలుగు ఉపాధ్యాయులు లేకపోవడం అత్యంత బాధాకరమని అఖిల భారత విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్) మండల అధ్యక్షుడు గోపగోని ఉదయ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయడం విద్యాశాఖ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.వార్షిక పరీక్షలు సమీపిస్తున్న ఈ కీలక సమయంలో కూడా ఉపాధ్యాయులను నియమించకపోవడం వల్ల సిలబస్ పూర్తి కాకపోవడం విద్యార్థులు విద్యాపరంగా నష్టపోతున్నారని తెలిపారు.విద్యా హక్కును కాపాడాల్సిన ప్రభుత్వం, బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.కావున సంబంధిత విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి, పలివెల పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులను నియమించి వార్షిక పరీక్షలకు పూర్తి స్థాయిలో సిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం అఖిల భారత విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని స్పష్టంచేశారు.

## పుష్కరిణి చెంతగల వాయు పుత్రునికి ఆకు పూజ



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదాద్రి పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలతో పాటు క్షేత్రపాలకుడైన వాయు పుత్రుని కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాదాద్రి కొండ పై అనుబంధ శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడు వాయు పుత్రునికి ఆకు పూజను ఘనంగా నిర్వహించారు. వాయు పుత్రునికి సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు. వాపుత్రునికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించిన జయసుధ



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** నార్కట్ పల్లి మండలం గోపలాయపల్లి గుట్టపై వేచి ఉన్న శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ఫిబ్రవరి ఒకటో తారీకు నాడు ఉదయం 10 గంటలకు కళ్యాణ మహోత్సవానికి నకిరేకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని అధికారికంగా ఆహ్వాన పత్రం గోపలాయ పల్లి సర్పంచ్ జయసుధ ముత్యాలు కలిసి మంగళవారం నాడు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోసుల యాదయ్య, మచ్చ లింగస్వామి,గాలి నరేంద్ర,అలీ నరసింహ, తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ కార్మికులకు అండగా యూనియన్



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** ప్రైవేట్ కార్మికులకు అండగా ఉండాలని ఏర్పడిందె తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ టెక్నీషియన్ యూనియన్ అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం ఎస్బిఐ బ్యాంక్ వద్ద ఎలక్ట్రీషియన్ డే సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా మాట్లాడుతూ. కేవలం జెండా ఎగరవేయడంతో నే మీ పని అయిపోలేదని వారి భద్రత కూడా మీ యూనియన్ దె బాధ్యత అని అన్నారు. రాష్ట్ర బాడి పిలుపు మేరకు ఈ అసోసియేషన్ బలంగా ఉంది అని అన్నారు. ఒక ఇంట్లో కరెంటు ఉన్నంతసేపు దాని విలువ తెలవదని ఒకసారి కరెంటు సమస్య వస్తే అప్పుడు మనకు గుర్తుకొచ్చేది ప్రైవేట్ ఎలక్ట్రిషన్స్ అని అన్నారు. ప్రజలకు ధాన్యమైన విద్యుత్తును అందించాలని అన్నారు. కరెంటు రిపేర్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా చేసుకోవాలని తెలిపారు. మీ యూనియన్ లో ఎలాంటి సమస్యలు వచ్చిన నన్ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చకిలం రాజేశ్వరరావు, తంగేళ్ల కర్ణాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,కుమ్మరి కుంట్ల వేణు, నాగేశ్వరరావు, అన్నమయ్య రాము, అరుణ్ కుమార్, తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ టెక్నీషియన్ జిల్లా అధ్యక్షులు తోట శ్రావణ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ అలీ, ఎస్.కె నభి, శ్రీను, సోమయ్య, మధు, ఏక స్వామి, గండూరి రమేష్, రవి, జానయ్య, లక్ష్మీనారాయణ, బ్రహ్మాచారి, నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

# తన పేరు చెప్పనందుకే కర్ల రాజేష్‌ను చిత్రహింసలకు గురిచేసి చంపారు

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,మేజర్ న్యూస్‌:** సీఎంఆర్ఎఫ్ నిధుల గోల్ మాల్ వ్యవహారంలో కర్ల రాజేష్ ను పోలీసుల అరెస్టు చేసి తన పేరు చెప్పనందుకే చిత్రహింసలకు గురిచేసి ఆయన చావుకు కారణమయ్యారని అందుకు కారణమైన ఉత్తం దంపతులపై ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసు నమోదు చేయాలని, చిలుకూరు ఎస్ఐగా అప్పుడు ఉన్న సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయాలని, అలాగే ఈ ప్రాంతం నుంచి మంత్రిగా ఉంటూ ఈ కేసును తొక్కిపట్టి నిజానిజాలు బయటకు రాకుండా వ్యవహరిస్తున్న మంత్రి పై చర్యలు తీసుకోవాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు.మంగళవారంకోదాడ పట్టణంలోని తన స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కర్ల రాజేశ్ హత్య విషయంలో చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి, ప్రోత్సహించిన ప్రజా ప్రతినిధులకుశిక్ష పడే వరకు తన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణంలో పోలీసులు సమగ్ర విచారణ చేసే చర్యలు తీసుకుంటారని స్వయంగా ఎమ్మెల్యే నే చెప్పారని అందుకు సంబంధించిన వీడియోను చూపించారు. కోదాడ--హుజూర్నగర్ నియోజకవర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుతానని పదేపదే గొప్పలు చెప్పుకునే ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక్కసారి తన గతాన్ని గుర్తు చేసుకోవాలని అన్నారు.నీటిపారుదల శాఖ మంత్రిగా ఉంటూ సొంత నియోజకవర్గాల్లో నీరు లేక భూగర్భ జలాలు ఎండిపోతున్నా, సాగునీరు లేక భూములు బీడుగా మారి రైతులు తీవ్రంగా నష్టపోతున్నా పట్టించుకోని పరిస్థితి నెలకొందని విమర్శించారు. అవినీతిపై సమగ్ర విచారణ జరిపి అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులకు లేఖ రాసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె నయం, పిట్టల భాగ్యమ్మ, శెట్టి సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దీవెనమ్మ కుటుంబానికి రూ . 5 వేలు ఆర్థిక సహాయం



**మిర్యాలగూడ (వేములపల్లి), మేజర్ న్యూస్‌:** మండలంలోని ఆమనగల్లు గ్రామ పంచాయతీకి చెందిన కనుకు దీవెనమ్మ గుండెపోటు తో హైదరాబాదులో మృతి చెందడం జరిగింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న టీవిటీ ఫౌండేషన్ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు మృతురాలి అంత్యక్రియ ఖర్చులకోసం తక్షణ సహాయంగా రూ . 5వేలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీవీ ఫౌండేషన్ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు చరవాణిలో మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడవద్దు అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటానని హామీ ఇచ్చారు. టివి టి ఫౌండేషన్ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అందించిన ఆర్థిక సాయం నగదును టివి టి ఫౌండేషన్ సభ్యులు గ్రామ పుర ప్రముఖులతో కలిసి మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# దివ్యాంగులు సమాజంలో గౌరవంగా ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు ఉపకరణాలు



**మునుగోడు,మేజర్ న్యూస్:**దివ్యాంగులు సమాజంలో గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు ప్రజా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలు అన్నారు.మంగళవారం తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో మునుగోడు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గం దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైనారు.ఈ సందర్భంగా నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన దివ్యాంగులకు మొత్తం 6 టీవీఎస్ జూపిటర్ స్కూటీలు, 4 ట్రై సైకిళ్లు లను పంపిణీ చేశారు.దివ్యాంగులకువారి అవసరాలను గుర్తించి సహాయ ఉపకరణాలు అందించడం మా బాధ్యత అన్నారు. దివ్యాంగులు స్వావలంబనతో జీవించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దివ్యాంగుల జీవితాల్లో ఈ ఉపకరణాలు కీలక మార్పు తీసుకువస్తాయని, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు వారి అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు.సహాయ ఉపకరణాలు అందుకున్న దివ్యాంగులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లకు,ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మునుగోడు మండలం కోతులారం గ్రామంలోనీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దివంగత వీరమళ్ల నరసింహ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,స్థానికులతో కలిసి వీరమల్ల నర్సింహ విగ్రహాన్ని ఆవిష్కరించినారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి,చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి,మండల పరిషత్ సూపరింటెండెంట్ మేకల విజయ భాస్కర్,ఐసిడిఎస్ సీడిపిఓ లావణ్య కుమారి ఐసిడిఎస్ సూపర్వైజర్ మెదబోయిన శివేష, మిరియాల నాగమణి,నూతన సర్పంచులు బొల్లం రమేష్ యాదవ్, పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ ,దాసరి గోవర్ధన్ యాదవ్, గోపగొని పాపయ్య,చీమల రాజు యాదవ్,అద్దంకి రామలింగయ్య,పగిడిమర్రి కవిత నరసింహ చారి,జాల జంగయ్య యాదవ్,కదిరే లింగయ్య,మాజీ సర్పంచ్ లు మాదగోని రాజేష్ గౌడ్,ముప్ప రవీందర్ రెడ్డి,మండల నాయకులు పుట్ట శ్రీనివాస్ రెడ్డి,కుంభం సురేందర్ రెడ్డి,పుట్ట శ్రీనివాస్ రెడ్డి, తీర్పారి అంజనేయులు,జాల మణి,దుబ్బ ప్రభాకర్,తాజా మాజీ ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన సర్పంచ్



**పాలకీడు, మేజర్ న్యూస్‌:** గిరిజనుల, పేదల పాలిట ఆత్మబంధువు మంత్రి ఉత్తమ్ అని పాలకవీడు మాజీ జెడ్పిటిసి బెట్టే తండా సర్పంచ్ మాలోతు బుజ్జి మోతిలాల్ అన్నారు. రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. పాలకవీడు మండలం బెట్టేతండా గ్రామానికి చెందిన మాలోతు సుధీర్ కు రూ 60 వేలు మంజూరి కాగా చెక్కును పంపిణీ చేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికే కాకుండా ఎవరికి ఏ చిన్న కష్టం వచ్చినా నేనున్నానంటూ మంత్రి ఉత్తమ్ సహాయ సహకారాలు అందిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహేష్, శివ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బ్యాంకుల ఉద్యోగుల సమ్మె విజయవంతం



**కోదాడ,మేజర్ న్యూస్‌:** ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వారానికి ఐదు రోజుల పని దినాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ కోదాడలో అన్ని బ్యాంకుల యూనియన్లు పట్టణంలో బంద్ ను నిర్వహించారు. మంగళవారం ఆల్ ఇండియా అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన శాఖ ఎదుట వివిధ బ్యాంకుల ఉద్యోగులు, సిబ్బంది పెద్ద ఎత్తున తరలి వచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐదు రోజుల పని దినాల డిమాండ్ ఎప్పటి నుంచో పెండింగ్?లో ఉందని, కేంద్ర ప్రభుత్వం దీనిపై మొండి వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్యాంకుల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, దీనివల్ల ఉన్న ఉద్యోగులపై పని ఒత్తిడి విపరీతంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, కొత్త నియామకాలు చేపట్టాలని వారు కేంద్రాన్ని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో మేనేజర్ శివకుమార్, చీఫ్ మేనేజర్ వీర స్వామి, శంకర్, వెంకటరత్నం, ఉమా మహేష్, చిట్టిబాబు, రాము, నందన్ రెడ్డి, సౌజన్య, రమ్య, సాయి బ్యాంకుల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 5 రోజుల పని దినాలను కల్పించాలి

సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్‌:



ప్రభుత్వ రంగ బ్యాంకులకు 5 రోజుల పని దినాలను కల్పించాలి అని ఎస్బిఐ ఉద్యోగస్తుల జిల్లా అధ్యక్షులు ఐతగాని మహేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో 400మంది బ్యాంకు ఉద్యోగస్తులు బైక్ ర్యాలీ నిర్వహించి, సమ్మె చేశారు. ఈ కార్యక్రమంలో సందర్భంగా మాట్లాడుతూ. వారంలో ప్రతి శని వారం సెలవు ప్రకటించాలని బ్యాంకు ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ నీ డిమాండ్ చేశారు. పది సంవత్సరాల క్రితం బ్యాంకు మేనేజ్మెంట్ అంగీకరించడం జరిగిందని అన్నారు.రెండు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని కానీ ఇంతవరకు అమలు చేయడం లేదని అన్నారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. అన్ని బ్యాంకుల యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో సమ్మెను నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ అసోసియేషన్ సెక్రటరీ సిహెచ్ భాస్కర్, యూనియన్ బ్యాంక్ సెక్రటరీ నరేష్, కెనరా బ్యాంక్ సెక్రటరీ సట్టు రామకృష్ణ, అన్ని బ్యాంకు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న నార్కట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు

నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:



గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాల్లో ఉత్తమ సేవలు అందించిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు ప్రతి సంవత్సరం ఉత్సవ సేవ పురస్కారాలు అందజేస్తారు అందులో భాగంగా రెవెన్యూ శాఖ తరపున ప్రజల కు ఉత్తమ ప్రతిభసేవ చేసినందుకుగాను నార్కట్ పల్లి తాసిల్దార్ వెంకటేశ్వరరావు జిల్లా కలెక్టర్ బడుగుచంద్ర శేఖర్ నేత, ఎస్పీ శరత్చంద్ర పవర్,చేత మీదుగా నల్గొండ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. అనంతరం పత్రికా విలేకరుల సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నార్కట్ పల్లి మండల ప్రజల సహకారం ఉండబట్టే ఈ అవార్డు అందుకు నని చాలాసంతోషంగా ఉందని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి తాసిల్దార్ ఆఫీస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్. తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులకు హెల్మెట్ , సీట్ బెల్ట్ రక్షణ కవచాలు

### హెల్మెట్ ధరించి వాహనం నడపాలి
### మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర రాజు
### అంగరంగ వైభవంగా జనయేత్రి ఫౌండేషన్ పంచమ వార్షికోత్సవం



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** వాహనదారులకు హెల్మెట్ , సీట్ బెల్ట్ ,రక్షణ కవచాలని ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని మిర్యాలగూడ డిఎస్ పి.రాజశేఖర రాజు అన్నారు. జనహితమే తమఅభిమాని సామాజికసేవాకార్యక్రమాలలో అలుపెరుగని అంకుటిత దీక్షతో ముందుకు సాగుతున్న జనయేత్రి ఫౌండేషన్ పంచమ వార్షికోత్సవాన్ని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం లోని ఎస్ వి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఫౌండేషన్ వ్యవస్థా పక చైర్మన్ డా. మునీర్ అహ్మద్ షరీఫ్ పర్యవేక్షణలో జరిగిన పంచమ వార్షికోత్సవ వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను, ఫోర్ వీలర్ నడిపే వాహనదారుడు సీట్ బెల్ట్ నుభారంలా కాకుం డా, తమ ప్రాణరక్షణ కవచం లా భావించాలని డిఎస్ పి రాజశేఖర రాజు తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇవ్వాల్సింది ఆస్తులు కాదు అంతకమించి మంచి సంస్కారం ఇవ్వాలని సూచించారు. ప్రమాదవశాత్తు జరిగే రోడ్డు ప్రమాదాలలో మృతి చెందే వారిలో అధిక శాతం తలకు తగిలిన తీవ్ర గాయాలు ,సీట్ బెల్ట్ , ధరించక పోవడం కారణంగా జరుగుతు న్నాయన్నారు. తాము చేసే చిన్న నిర్లక్ష్యం ఒకకుటుంబం మొత్తాన్ని కోలుకోలేని దెబ్బ తీస్తుందని, మీ కుటుంబం మీ కోసం ఇంట్లో ఎదురు చూస్తుందని పేర్కొన్నారు. జనహితమే తమ అభిమతంగా భావించి జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలకు పోలీసుల సహకారంసదాఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదాలలో మరణాల రేటును మరింతగా తగ్గించాలని మహోన్నతమైన ఆశయంతో పోలీస్ శాఖ చేపట్టిన యజ్ఞంలోప్రజలందరు పోలీసులకు సహకరించి, ప్రయాణ సమయంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. ప్రపంచ ప్రఖ్యాత బ్లడ్ డోనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ జనయేత్రి ఫౌండేషన్ సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు విద్యా వైద్య పరమైన సేవలు అందించాలన్నారు. యువత రక్తదానాలు చేసి ప్రాణదాతలు కావాలని ఆపదలో ఆదుకు న్నవాడే నిజమైన దేవుడని ఆయన తెలిపారు.హాస్య వినోద నటులు సుమన్ శెట్టి మాట్లాడుతూ గతంలో డాక్టర్ లే దేవుళ్ళుగా భావించేవారని, ప్రస్తుతం జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో పాల్గొని సేవలు అందిస్తున్న ప్రతి ఒక్కరు నిజమైన దేవుల్లే అని ఆయన పేర్కొన్నారు. జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సినీ ఇండస్ట్రీతరపున అవసరమైన సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. సమాజ సేవతోనే ఆత్మసంతృప్తి కలుగుతుందనే భావనతో జనయేత్రి ఫౌండేషన్ను స్థాపించి ఉమ్మడి తెలుగు ప్రజలతోపాటు ఇతర రాష్ట్రాలలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అలుపెరుగని ఆత్మవిశ్వాసి జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థా పకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ తో పాటు ఆయన అడుగుజాడలలో నడుస్తూ అనుక్షణం వెన్నంటి నిలుస్తున్న ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈసందర్భంగా జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా మునీర్ అహ్మద్షరీఫ్ మాట్లాడుతూ కుల, మత, వర్గ, వైషమ్యాలకు తావు లేకుండా, సహృదయంతో సేవానిరతిని పాటిస్తూ నిస్వార్థంగా పేదలకు, నిరుపేద విద్యార్థులకు, రోగులకు, ఆకలితో తల్లడిల్లే అభాగ్యులను గుర్తించి అవసరమైన సహాయ సహకారాలు జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్నామన్నారు. సమాజంలో అక్క అడుగున ఉన్నటువంటి నిరుపేద కుటుంబాలకు ఉచిత విద్య, వైద్యం అందచేయాలనే సంకల్పంతో పాటు వివిధ రకాలుగా సేవలు నిర్వహిస్తూ రక్తదాన శిబిరాలు, అత్యవసర పరిస్థితులలో క్షతగాత్రులకు అవసరమైన రక్తదానం చేస్తూ, ప్రాణాపాయంనుండికాపాడుతున్నామని పేర్కొన్నారు. దీనితోపాటు ఉచిత వైద్య శిబిరాలు , అన్నదానం, దుప్పట్ల పంపిణీ, మజ్జిగ పంపిణీ, చలివేం ద్రాలు , అనాధ శరణాలయాలు, వృద్ధాశ్రమాలలోని నిరాశ్రయులకు వండ్లు, భోజనం ఏర్పాట్లతోపాటు ఏదో మధ్యతరగతి విద్యార్థులకు అవసరమైన పెన్నులు, ప్యాడ్లు పంపిణీ చేయడంతో పాటు, ఆపదలో ఉంది అర్ధకలితో అలమటిస్తున్న అభాగ్యులను గుర్తించి అవసరమైన నిత్యావసర సరుకులు, నిస్సహాయులకు ఆర్థిక సహాయ సహకారాలు, అనేక సామాజిక సేవలను అందిస్తున్నామన్నారు. అనంతరం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సేవకులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలోతొలిమహిళా ఆడియో ఇంజనీర్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ సాజిదా ఖాన్, జనయేత్రి ఫౌండేషన్ అడ్మినిస్ట్రేషన్ లింగారెడ్డి, ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ అజ్మత్ ఖాన్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, పుడమి సాహితి వేదిక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పోనుగోటి హనుమంతరావు, స్టీరింగ్ కమిటీ తెలంగాణ సభ్యులు జాజాల కృష్ణ, దయాకర్ రెడ్డి, సయ్యద్ అజ్మత్, గాదె నరసింహ, కోట సైదులు, ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు పల్లె కిషోర్ కుమార్, కార్యదర్శి తాజ్ బాబా, కార్యనిర్వాహక అధ్యక్షులు కోమరాజు యాదగిరి, పాల్గొన్నారు.

## హెవీ డోస్లతో ఆర్ఎంపీల హవా..!
## హద్దులు దాటి ట్రీట్మెంట్ చేస్తున్న వైనం




**మద్రిగూడ, మేజర్ న్యూస్:** మండలంలో స్టెరాయిడ్ ఆర్ఎంపీల హవాజోరుగా నడు స్తోంది. వైద్యంపై చిన్న అవగాహన ఉంటే చాలు చిన్నపాటి క్లినిక్ బోర్డులు ఓపెన్ చేసి లాభార్జనేలక్ష్యంగా ప్రైవేట్ వైద్య దందాకు తెరలేపుతున్నారు. చిన్నపాటి సాధారణ జ్వరాలు, జలుబు, శరీర నొప్పులు వంటి చిన్న సమస్యలకే అధిక మోతాదులో యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు, నొప్పి నివారక ఇంజెక్షన్లు వాడి గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవితాలతో చలగాటమాడుతున్నారు ఈ కేటుగాళ్లు. క్వాలిఫికేషన్ లేని కొందరు =వీలు పూర్తి వైద్యుల్లా వ్యవహరిస్తూ వైద్యం పేరుతో ప్రజా సొమ్మును దోచుకుంటున్నారు. వృద్ధుల విషయంలో ప్రైవేటు హాస్పిటల్ కి వెళ్తే జబ్బులు ఇట్టే తగ్గిపోతున్నాయని ప్రజలకు ఒక మానసిక ఆలోచనలను క్రియేట్ చేశారు. మండల కేంద్రంలో ఉన్న 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యం రోగికి వచ్చిన జబ్బును బట్టి కోర్స్ ఉంటుంది. కానీ ఆర్ఎంపీల దగ్గర అలా కాదు స్టెరాయిడ్ ఇంజక్షన్ మాత్రలు వాడుతూ ఒక నమ్మకాన్ని సృష్టించారు. తాత్కాలికంగా రోగికి ఉపశమనం లభించినా, దీర్ఘకాలంలో కాలేయం, మూత్రపిండాలు, గుండె, రోగనిరోధక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని మేధావి వర్గం హెచ్చరిస్తుంది. ప్రభుత్వ మెడికల్ అధికారులు హెవీడోస్టెరాయిడ్ వాడే ఆర్ఎంపీ లపై తనిఖీలు లేకపోవడం వల్లే విస్తృతంగా ఆర్ఎంపీలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. తాత్కాలిక ఉపశమనానికి లోనై అనధికార వైద్యంపై ఆధారపడటం ప్రాణాలకు ముప్పుగా మారే ప్రమాదం ఉంటుంది. జిల్లా వైద్యాధికారులు డెమో తనిఖీల కోసం ఆదేశాలు జారీ చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా ఆర్ఎంపీలు నమ్మకం ముసుగులో వైద్యం పేరుతో గట్టిగానే దోచుకుంటున్న పరిస్థితి నెలకొంది.

## బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు.



**చివ్వేంల, మేజర్ న్యూస్:** బాల్య వివాహాలను ప్రోత్సహించినా సహకరించినా చట్టరీత్యా నేరమని బొల్లికొండ సైదులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుంజాలూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళా, శిశు, సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ్? ముక్త్? భారత్? 100 రోజుల కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే నష్టాలతో పాటు అందుకు ప్రోత్సహించిన వారికి పడే శిక్షల గురించి వివరించి మాట్లాడారు బాల్య వివాహాలు బాలల భవిష్యత్కు ఎంతో ఆటంకం కలిగిస్తాయన్నారు. పెళ్లికి ముందే ఇరువురి వయస్సును ప్రతిఒక్కరూ తప్పకుండా ధ్రువీకరించుకోవాలని సూచించారు. అబ్బాయికి 21, అమ్మాయికి 18 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలన్నారు. బాలికల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నాయని చెప్పారు. నేటి బాలలే రేపటి పౌరులు అని, వారిని ప్రోత్సహించి చదివిస్తే ఉన్నత చదువులు చదివి విద్యావంతులు అవుతారని పేర్కొన్నారు. బాల్య వివాహాలు జరిపిస్తే రూ.లక్ష జరిమానాతో పాటు రెండేళ్ల జైలుశిక్ష విధిస్తారని హెచ్చరించారు. అలాగే వివాహానికి సహకరించిన వారిపైన కూడా ఎఫ్ఐఆం? నమోదవుతుందన్నారు.బాల, బాలికలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా డయల్ 100,1098కు కాల్చేసి సహాయం పొందవచ్చన్నారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్, జటంగి సమునయ్య,హైస్కూల్ హెడ్ మాస్టర్ అనిత, స్వరూప, శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రావణి, వార్డ్ మెంబర్స్ కొప్పు సైదులు, పెదపోలు చందన, వీరయ్య గౌడ్, ఏఎన్ఎం జ్యోత్స్న, అంగని వాడి టీచర్లు పూలమ్మ, లక్ష్మీ,ఆశ వర్కర్లు ఎల్లమ్మ, రాణి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య గౌడ్, పెద్దలు పాపిరెడ్డి,కోటయ్యచారి, కొప్పు భద్రాద్రి, వడ్లకొండ హరిష్,దొనకొండ మురళి, బాల బాలికలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శతఘటాభిషేకం



భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్: భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయ 49 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవా లయ అధ్యక్షుడు సీత సత్యనారాయణ, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో మంగళవారం స్వామివారికి శతఘటభిషేకం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మహిళలు స్థానిక టూరిజం పార్కు నుండి బిందెలతో గంగా జలాన్ని ర్యాలీగా తీసుకువచ్చి స్వామివారికి అభిషేకం చేశారు. ఈ శతకటాభిషేకం కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తడక వెంకటేశం , అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్, చేనేతకార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు,దేవాలయ ఉపాధ్యక్షుడు భారత ఆంజనేయులు ,ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి ,సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు చిక్క వెంకటేశం, వనం కృష్ణ ,జిట్ట చంద్రమౌళి, మెరుగు యతినందం ,నక్క రామచంద్రం, ఆటిపాముల నాగేష్, బడుగు బాలమణి,గుండు జయలక్ష్మి, దునుక పద్మావతి, పొట్ట బత్తిని శిరీష, మరియు దేవాలయ ప్రధాన అర్చకుడు దోర్నాల కృష్ణ పంతులు, అర్చక సలహాదారులు రుద్ర పాండురంగ శాస్త్రి తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి



**చిట్యాల,మేజర్ న్యూస్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని1వ వార్డు శివనేని గూడెంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం నిర్వహించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.మాటాడుతూకేసీఆర్ హయంలో శివనేని గూడెంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరిం చారు.అబద్ధాలతో, మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసగించిన తీరు, రెండేళ్ల నుండి ప్రజా వ్యతిరేక విధానాలు ఆయన వార్డులో తిరుగుతూ ప్రజలకు వివరిం చారు.నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో దాదాపు 2 కోట్ల పై చిలుకు నిధుల తో ఈార్డులో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేశానాని,అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇచ్చానాని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే రెండేళ్ల నుండి శివనేని గూడెంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని,ఎన్నికల సమ యంలో శిలాఫలకలు మార్చి కొత్త శిలాఫలకాలు పెట్టి కొత్త శంకుస్థాపనలతో ప్రజలను మాయ చేస్తున్నారని,డంపింగ్ యార్డు విషయంలో స్థానిక ఎమ్మెల్యే ద్వంద వైఖరి ప్రదర్శిస్తున్నాడని.నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో డంపింగ్ యార్డు పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు,మున్సిపాలిటీలో దీనిపై ఎలాంటి తీర్మానం చేయలేదని అన్నారు. మున్సిపాలిటీలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలవ్వాలంటే బీఆర్ఎస్ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, పార్టీ నాయకులు జడల ఆది మల్లయ్య, శేపూరి రవీందర్, కూరెళ్ళ లింగస్వామి, ఆగు అశోక్ పాల్గొన్నారు